కరపత్రం ఆవిష్కరిస్తున్న ప్రేమ్‌సాగర్

## ప్రాపర్టీ షోను వినియోగించుకోవాలి

### క్రెడాయి రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్ సాగర్

నయీంనగర్, జనవరి 9 : వడ్డేపల్లి రోడ్డులోని పీజీఆర్ గార్డెన్‌లో ఈ నెల 11,12న క్రెడాయి వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ తెలిపారు. గురువారం కేయూ జంక్షన్ సమీపంలోని వారి కార్యాలయంలో అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. నూతనంగా ఇల్లు, విల్లా, అపార్ట్‌మెంట్ కొనుగోలు చేయాలనుకునే వారు లేదా సొంతంగా ఇల్లు నిర్మించుకునే వారికి ఇదొక మంచి అవకాశమని, లోన్ సౌకర్యం కోసం వివిధ బ్యాంకర్లను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నామని తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, అమరేందర్, అమరలింగేశ్వర్, రవీందర్, మనోహర్ రాజేందర్, రజినీకాంత్, నాగరాజు, హరిప్రకాశ్ పాల్గొన్నారు.

## పెళ్లి కావడం లేదని యువకుడి ఆత్మహత్య

ఆత్మకూరు, జనవరి 9 : హౌసుబుజుర్గు గ్రామానికి చెందిన మండల కమలాకర్ (37) గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా పెళ్లి సంబంధాలు చూస్తున్నప్పటికీ కుదరడం లేదని, వివాహం కావడం లేదనే మనస్తాపంతో కమలాకర్ రేకుల షెడ్డులోని ఇనుప పైపునకు ఉరేసుకొన్నాడు. మృతుడి తల్లి సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

**పురుగుల మందు తాగి మరొకరు..**

ఆత్మకూరుకు చెందిన పరికిరాల రాజయ్య(53) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ సంతోశ్‌కుమార్ కథనం ప్రకారం.. రెండు సంవత్సరాల క్రితం రాజయ్య హనుమకొండకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో ఆరెపల్లి వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి కిందపడిపోయాడు. అప్పటి నుంచి మతి స్థిమితం కోల్పోయాడు. చికిత్స చేసినప్పటికీ నయం కాకపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

## చలి వాగులో మృతదేహం గుర్తింపు

ఆత్మకూరు, జనవరి 9 : మండలంలోని నీరుకుళ్ల చలివాగు చెక్ డ్యాంలో గురువారం మృతదేహం గుర్తించినట్లు సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు. మృతుడి వయసు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపర్చినట్లు చెప్పారు.

## కేయూ న్యాయ విభాగ పాఠ్య ప్రణాళికా అధ్యక్షుడిగా సుదర్శన్

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : కేయూ న్యాయ విభాగ పాఠ్య ప్రణాళికా అధ్యక్షుడిగా సుదర్శన్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఈ పదవిలో రెండు సంవత్సరాలు కొనసాగనున్నారు.

# ఎల్కతుర్తి జంక్షన్ పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ ప్రావీణ్య
- కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, జనవరి 9 : ఎల్కతుర్తి జంక్షన్ లెవలింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వంగరలో పీవీ విజ్ఞాన కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులన్నీ ప్రారంభించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి మిగిలిన, పాఠశాలల ఆధునీకరణలో భాగంగా చేపట్టిన, అలాగే నియోజకవర్గం పరిధిలో వివిధ శాఖలకు సంబంధించి పనులు మిగిలి ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, సీపీవో సత్యనారాయణరెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేశ్, ఆర్‌అండ్‌బీ ఈఈ సురేశ్‌బాబు, టీజీఈడబ్ల్యూ ఐడీసీ డీఈ రవీందర్, కుడా ఈఈ భీంరావు, తహసీల్దార్లు ప్రవీణ్‌కుమార్, జగత్‌సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెస్సా) నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆమె కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నమనేని జగన్‌మోహన్ రావు, జిల్లా అధ్యక్షుడు దాసరి మురళీధర్‌రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి పెరుమాండ్ల రాజేశ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోల రాజేశ్, శ్రీనివాస్, ట్రెస్సా రాష్ట్ర సహాధ్యక్షుడు ఎండీ రియాజుద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భావ్‌సింగ్, వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు భాస్కర్, రాజ్‌కుమార్, కార్యదర్శి ఇర్ఫాన్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజ్ ప్రకాశ్ పాల్గొన్నారు.

బైక్ దొంగల అరెస్ట్ చూపిస్తున్న ఏసీపీ దేవేందర్‌రెడ్డి

## నలుగురు బైక్ దొంగల అరెస్ట్

సుబేదారి, జనవరి 9 : బైక్ దొంగతనాలకు పాల్పడిన నలుగురు దొంగలను సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు.గురువారం సుబేదారి పోలీసు స్టేషన్‌లో హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి నలుగురు దొంగలను అరెస్ట్ చూపించి వివరాలు వెల్లడించారు. హనుమకొండ జిల్లా పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముసుకుల అఖిల్, ముసుగుల అభిరామ్, ముసుకుల సిద్ధార్థ, ముసుకుల మధుసూదన్ జల్సాలకు అలవాటు పడి కేయూసీ పోలీసు, సుబేదారి పోలీసు స్టేషన్ల పరిధిలోని రాంనగర్, సాయినగర్, బాలసముద్రం, నయింనగర్, అమరావతి నగర్ కాలనీల్లో రాత్రి సమయాల్లో ఇళ్లల్లో పార్కింగ్ చేసిన బైక్‌లను దొంగతనం చేశారు. హనుమకొండ అదాలత్ వద్ద సుబేదారి పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో నలుగురు నిందితులు పట్టుబడ్డారు. నిందితులు నుంచి రూ.4.60లక్షల విలువైన ఆరు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, ఎస్సై గాలిబ్, ఏఎస్సై పాపయ్య, సిబ్బందిని ఏసీపీ అభినందించి రివార్డులు అందజేశారు.

## కొత్తకొండ ఆలయ చైర్మన్‌గా చంద్రశేఖర్‌గుప్తా

భీమదేవరపల్లి, జనవరి 9 : కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా కొమురవెల్లి చంద్రశేఖర్‌గుప్తాను నియమిస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. సభ్యులుగా కొంగొండ సమ్మయ్య, కురుమల్ల మంజుల, గనబోయిన కొమురయ్య, బత్తిని శ్రీనివాస్, గుగులోత్ రాజునాయక్, పెండ్యాల తిరుపతి, పోలు సంపత్, తల్లం విక్రమ్, బానోత్ కిషన్ నాయక్, బోయినపల్లి ఉమాపతిరావు, దామెరుప్పుల కోటేశ్వర్, కందూరు దేవేందర్‌రెడ్డి, అనుకోటి నాగరాజు నియామకమయ్యారు. తనపై నమ్మకంతో కమిటీ చైర్మన్‌గా నియమించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

## జర్నలిస్టు ముఖేష్ హత్యపై ప్రజాసంఘాల నిరసన

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ గురువారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాఫ్రంట్ వరంగల్ ఉమ్మడి జిల్లా బాధ్యులు జనగాం కుమారస్వామి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల హక్కుల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులను హత్యలు చేస్తున్నారని, ముఖేష్ హత్యకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, చైతన్య మహిళా సంఘం కన్వీనర్ కళ, భారత్ బచావో నాయకుడు గోపు సోమయ్య, పౌర హక్కుల సంఘం నాయకుడు జయంత్ పాల్గొన్నారు.

## కేయూ చెస్ టీం ఎంపిక

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : చెన్నైలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ (మెన్) టోర్నమెంట్ టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి వెంకయ్య తెలిపారు. వీరిలో విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కాలేజీ (కో-ఎడ్యుకేషన్) నుంచి అరుణ్‌కుమా ర్, సుబేదారి యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ నుంచి ప్రశాంత్, వరంగల్ కిట్స్ కాలేజీ నుంచి అద్వైత్, టీవీఎన్ దివ్యాంశ్, సంజయ్‌చంద్ర, లోకేశ్ ఉన్నారని, వీరికి మేనేజర్‌గా కిట్స్ వ్యాయామ అధ్యాపకుడు మహేశ్ వ్యవహరిస్తారని తెలిపారు.

## యూజీసీ మార్గదర్శకాలు రద్దు చేయాలి

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) తీసుకొచ్చిన డ్రాఫ్ట్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మొదటి గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే విశ్వవిద్యాలయాల నిర్వహణలో గవర్నర్ల జోక్యం ఇబ్బందికరంగా మారిందని, కేంద్రం తీసుకొచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తున్నదన్నారు. ఎస్ఎఫ్ఐ కేయూ కమిటీ సభ్యులు అజయ్, మల్లేశ్, రాహుల్, సందీప్, రత్నాకర్, వినయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజీలో వన మహోత్సవం

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీలో గురువారం వన మహోత్సవం నిర్వహించారు. కేయూ వీసీ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ జ్యోతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. రోజురోజుకు తరిగిపోతున్న అడవులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని, చెట్లు లేకపోవడం వల్లే పర్యావరణ కాలుష్యం పెరిగిపోతున్నదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేశ్, కళాశాల అధ్యాపకులు ప్రసాద్, గిరిప్రసాద్, స్వామి, సురేశ్, కనకయ్య, రవీందర్, శ్రీనివాస్, సుచరిత, శ్రీలత, సాహితి, ఫిరోజ్, సునీత, మయూరి పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

భీమదేవరపల్లి/కాజీపేట, జనవరి 9 : వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ముల్కనూరు ఎస్సై నంద్రు సాయిబాబు అన్నారు. గురువారం మండలంలోని కొత్తకొండలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. పోలీసు సిబ్బంది ఎండీ కలీం, రాజిరెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలని కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగబాబు సూచించారు. నగరంలోని త్రివీ పాఠశాలలో 'రోడ్డు భద్రత పాటిద్దాం...ప్రమాదాలు నివారిద్దాం' అనే నినాదంతో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్సై రామారావు పాల్గొన్నారు.

## కేడీసీ డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదల

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల(స్వయం ప్రతిపత్తి) డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల చేశారు. గురువారం కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణాధికారి తిరుమలాదేవి విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ రాజారెడ్డి తెలిపారు. 39 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. పరీక్షల నియంత్రణాధికారి శివనాగశ్రీను, కొమురయ్య, త్యాగయ్య, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ రజినీలత పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్‌కు టీజీఎస్సీపీసీఆర్ చైర్మన్ అభినందన

ప్రవీణ్‌కుమార్‌కు అభినందన పత్రం అందజేస్తున్న టీజీఎస్సీపీసీఆర్ చైర్మన్

హనుమకొండ, జనవరి 9 : జిల్లా బాలల పరిరక్షణ విభాగ ఇన్‌చార్జి అధికారి ప్రవీణ్ కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ శ్రీనివాసరావు గురువారం హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో అభినందించారు. బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు, బాలల పరిరక్షణ కమిటీల బలోపేతం, బాల అదాలత్ కార్యక్రమం విజయవంతం కావడానికి క్రియాశీలకంగా పాత్ర పోషించినందుకు అభినందన పత్రం అందజేశారు.

## గౌరవెల్లి రైట్ కెనాల్ కింద 90వేల ఎకరాలకు సాగునీరు

భీమదేవరపల్లి, జనవరి 9 : గౌరవెల్లి రిజర్వాయర్ రైట్ కెనాల్ ద్వారా 90వేల ఎకరాలకు సాగునీరందుతుందని ఆర్డీవో రమేశ్ రాథోడ్ అన్నారు. గురువారం మండలంలోని మల్లారం, కొత్తకొండ, ముత్తారం గ్రామాల్లో రైట్ కెనాల్ వల్ల భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయాలు సేకరించారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని చెప్పారు. ఎస్సారెస్పీ నుంచి మిడ్‌మానేరుకు అక్కడి నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గౌరవెల్లి ప్రాజెక్టుకు నీరు చేరుతుందన్నారు. భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు, కొత్తపల్లి మినహాయించి మిగిలిన గ్రామాలకు, వేలేరు మండలంలోని ఎర్రబెల్లి, కన్నారం గ్రామాలకు ఈ రైట్ కెనాల్ వస్తున్నట్లు చెప్పారు. ఈ కాల్వ ద్వారా ముత్తారంలో 9 ఎకరాలు, మల్లారంలో 10, కొత్తకొండలో అత్యధికంగా 51 ఎకరాల భూములు కోల్పోతున్నారని, 300మంది వరకు రైతులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ఈ కెనాల్‌పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే నెలరోజుల్లోగా చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈ చైతన్య, భూసేకరణ డీటీ జయచందర్, తహసీల్దార్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఐనవోలు ఆలయ ఉత్సవ కమిటీ నియామకం

ఐనవోలు, జనవరి 9 : ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయ ఉత్సవ కమిటీని నియమిస్తూ ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటి పదవీ కాలం జనవరి 12 నుంచి 15వ తేదీ వరకు కొనసాగనుంది. ఉత్సవ కమిటీలో 14 మంది ఉన్నారు. సభ్యులు (ధర్మకర్త)గా కమ్మగొని ప్రభాకర్‌గౌడ్ (కొత్తపల్లి), మానాల సుదర్శన్‌రెడ్డి (కొండపర్తి), బందెల వెంకన్న (దౌలత్‌నగర్), ధరం పూర్ణచందర్ (పర్వతగిరి), బండ సరిత (ల్యాబర్తి), గుంటి కుమారస్వామి (ఇల్లంద), కొండేటి మమత (వర్ధన్నపేట), నూనావత్ కీమానాయక్ (బీకే తండా), కూస చిరంజీవి (పెరుమాండ్లగూడెం), పెండ్లి సంపత్ (ఒంటిమామిడిపల్లి), దోమకొండ హరీశ్ (నందనం) నూతనగంటి రాజు (దమ్మన్నపేట), పల్లకొండ రమేశ్ (ఐనవోలు), సిరిమల్ల మధుసూదన్ (కొండపూర్, రంగారెడ్డి జిల్లా)ను నియమించారు.

## సన్నాహక మహా ప్రదర్శన విజయవంతం చేయాలి

హనుమకొండ, జనవరి 9 : ఈ నెల 19న హనుమకొండలో జరిగే సన్నాహక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎంఎస్పీ జాతీయ నేత మంద కుమార్ పిలుపునిచ్చారు. గురువారం నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మాదిగలను మోసం చేస్తున్నందుకు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల మహా ప్రదర్శన నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎంఎస్పీ జాతీయ నేత వేల్పుల సూరన్న, జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్, ఎంఈఎఫ్ జాతీయ కార్యదర్శి కుమ్మరి రాజయ్య, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు పుట్ట రవి, మంద రాజు, ఆరెపల్లి పవన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ పాల్గొన్నారు.

## విచారణ చేపట్టిన అధికారులు

### 'నమస్తే' కథనానికి స్పందన

నయీంనగర్, జనవరి 9 : ప్రైవేట్ వ్యక్తులు దళితుల భూములను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని 'నమస్తే తెలంగాణ' పత్రికలో అధికారులపై మర్లవడ్డ దళితులు అనే వార్తను గురువారం ప్రచురించింది. స్పందించిన పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడ ఏం జరుగుతున్నదని ఆరా తీసినట్లు తెలిసింది.

## మందుల కొరత రాకుండా చూసుకోవాలి

### సెంట్రల్ డ్రగ్ స్టోర్‌ను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

సెంట్రల్ డ్రగ్ స్టోర్‌లో తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

వరంగల్, జనవరి 9 : మందుల కొరత లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఎంహెచ్‌వో అప్పయ్య అదేశించారు. గురువారం సెంట్రల్ డ్రగ్ స్టోర్‌ను ఆయన తనిఖీ చేశారు. రాష్ట్ర స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ కావాల్సిన మందులు ఎప్పటికప్పుడు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మందుల సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్‌లో ఉన్న మందులను పరిశీలించారు. కార్యక్రమంలో సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఫార్మాసిస్టులు ఉప్పు భాస్కర్, నళిని పాల్గొన్నారు. అలాగే ఈ నెల 11న ఉదయం 11 గంటలకు కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల కాన్వరెన్స్ హాల్‌లో ఈ-ఔషధాలపై వర్క్‌షాపు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. యూపీఏ, పీహెచ్‌సీ, హనుమకొండ ప్రసూతి, టీబీ ఆస్పత్రితో పాటు వైద్య విధాన పరిషత్‌కు చెందిన వైద్యాధికారులు, ఫార్మాసిస్టులు, నర్సింగ్ అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

## నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి

హనుమకొండ, జనవరి 9 : ఆదాయం పన్నుశాఖ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదాయపన్ను అధికారి మహేందర్ బాబు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్‌తో కలిసి డీడీవోలు, ఉద్యోగులకు ఆదాయపన్ను రిటర్న్ దాఖలుపై అవగాహన కల్పించారు. పన్ను ఎగవేతదారులపై అధిక మొత్తంలో పెనాల్టీ వసూలు చేస్తామన్నారు. ఐటీఆర్-1 జూలై 31లోగా ఫైల్ చేయాలన్నారు. అసిస్టెంట్ ట్రెజరీ అధికారి అన్వర్ హుస్సేన్, ఐటీ ఇన్‌స్పెక్టర్ అవినాశ్, రాజు పాల్గొన్నారు.

## ఒగ్గు పూజారులపై చర్యలు తీసుకోవాలి

ఐనవోలు, జనవరి 9 : ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో ఒగ్గు పూజారుల అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఆలయ ఆవరణంలో వేసే పట్టం కోసం దేవస్థానం టికెట్ తీసుకున్నా రూ. 200 నుంచి రూ.500 వరకు చెల్లించకపోతే ఒగ్గు పూజారులు పట్టం వేయడం లేదని వేములవాడకు చెందిన భక్తుడు చైతన్య ఆరోపించాడు. ఒగ్గు పూజారుల అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని కోరాడు. ఈ విషయంపై ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు వివరణ కోరగా, భక్తులు ఆలయంలో జరిగే అక్రమ వసూళ్లపై రాతపూర్వంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## యువతిని వేధించిన యువకుడికి రిమాండ్

మడికొండ, జనవరి 9 : యువతిని వేధించిన కేసులో నిందితుడికి రిమాండ్ విధించినట్లు మడికొండ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ తెలిపారు. మడికొండకు చెందిన ఓ యువతిని అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఆకుల అఖిల్‌ను తరచూ వేధిస్తుండడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి నిందితుడు అఖిల్‌ను కోర్టులో ప్రవేశపెట్టగా జైలు శిక్ష విధించిందన్నారు. అలాగే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మడికొండ పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ పోలీస్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను అతికించామని, స్టేషన్‌కు వచ్చే వారు ఈ క్యూఆర్‌ను వినియోగించుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో జిల్లా సైన్స్ అధికారి

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని ఎస్‌వీకేఎం పాఠశాలలో ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో హనుమకొండ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు డీఈవో వాసంతి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి తెలిపారు. ఇన్‌స్పైర్ విభాగంలో జెస్సీ రూపొందించిన ప్రాజెక్టు 'ఏ గ్లోవ్స్ ఫర్ ఉమెన్ సేఫ్టీ' జాతీయస్థాయికి ఎంపికైందన్నారు. అలాగే ఎం మన్విత రెడ్డి 'నేచురల్ ఫార్మింగ్ సబ్ థీమ్'లో రూపొందించిన 'మోర్ మాయిశ్చర్ విత్ లెస్ వాటర్' అనే ప్రాజెక్టు ఈ నెల 19న పుదుచ్చేరిలో నిర్వహించబోయే దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. 'మిలెట్స్ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్'పై నిర్వహించిన రాష్ట్రస్థాయి సెమినార్‌లో విష్ణువేద్ ద్వితీయస్థానం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విజేతలకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ విజైంద్రభూయి, రాష్ట్ర విద్యాశిక్షణా పరిశోధనా మండలి సంచాలకుడు రమేశ్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**పాస్‌పోర్ట్ పోయినది**

నేను, ఏదునూరి మమత D/o ఏదునూరి సంపత్ నా యొక్క పాస్‌పోర్ట్ డిసెంబర్ 16న కమలాపురం నుండి మంగపేటకు వెళుతుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. నాపాస్‌పోర్ట్ నం. M8425867 గల పాస్‌పోర్టు మంగపేట, గాని ఇతర ప్రాంతాలలోని ఎవరికి లయిన దొరికితే మంగపేట పోలీస్ స్టేషన్‌లో కానీ, లేదా నా ఫోన్ నెం. 9490395672, 7330780394 లలో గాని సంప్రదించి ఇవ్వగలరని ప్రార్థన.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

# పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

తహసీల్దార్ ఆఫీస